తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
23 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

## అక్రమంగా మానేరు వాగు నుండి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

### ఎస్ఐ ఆవుల తిరుపతి



**వీణవంక ఫిబ్రవరి 22 (జనంసాక్షి)**
వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి,మానేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి, మానేరు వాగు నుండి ఆదివారం ఉదయం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్‌ను ఆపి ఇసుక తరలింపునకు ప్రభుత్వ అనుమతి పత్రాలు అడిగాగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇట్టి ట్రాక్టర్ అక్రమంగా ఇసుకను తరలిస్తుండటంతో ఇట్టి ట్రాక్టర్ ను పట్టుకుని స్థానిక పోలీ?సస్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తున ట్రాక్టర్ బొంగోని రమేష్,ట్రాక్టర్ యజమాని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గెల్లు శంకర్,తోపాటు ట్రాక్టర్ నంబర్ TS 03 ,v 0124 పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ వీణవంక మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టి ట్రాక్టర్ల యజమానులపై చట్టరీత్యా చర్య తీసుకుంటానని వారన్నారు.ఎవరైనా ఎంతటి వారైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి ట్రాక్టర్ల సమాచారం ఇవ్వాలని100 ఫోన్ చేయాలని సమాచారం ఇచ్చిన వాళ్ల పేర్లు గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

## బాల సంఘం అధ్యక్షులుగా కల్లెడ శంకర్

**కథలాపూర్, ఫిబ్రవరి 22(జనం సాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని బాల సంఘం అధ్యక్షునిగా కల్లెడ శంకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ను ఎన్ను కున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి చూపుతానని, గత 30 సంవత్సరాల నుండి బాల సంఘం కథలాపూర్ మండల అభివృద్ధికి కృషి చేస్తుందని దీనిలో నాకు అధ్యక్షుని పదవి ఇవ్వడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఉంచి ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, రాజ్ కుమార్, తిరుపతి రెడ్డి, చిలుక వెంకటేష్, నయీ మ్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం లయన్స్ క్లబ్ కు - సభ్యులకు ఉత్తమ అవార్డులు



**పిట్లం ఫిబ్రవరి 22(జనంసాక్షి)**
పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలకు గాను ఉత్తమ క్లబ్ అవార్డు సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ భవనం లో అందుకోవడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్య క్షులు నారాయణ తెలిపారు. పిట్లం లయన్స్ క్లబ్ కు మొత్తం మీద 11 అవార్డులు వచ్చాయి అన్నారు. 2024-25 సంవత్సరానికి గాను 48 వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఉత్తమ అధ్యక్షులుగా కాశి రెడ్డి, ఉత్తమ జోన్ చైర్మన్ గా కిషన్, ఉత్తమ జిల్లా చైర్మన్ లు సంజీవ్ రెడ్డి, నారాయణరెడ్డి, వేణుగోపాల్, రాజేం ద్రప్రసాద్, అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలు, రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, జిల్లా చైర్మన్ కిషన్, సభ్యులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేసిన బహిరంగ చర్చకు సిద్ధం:ఎస్ యు ఐ నాయకుల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (జనం సాక్షి):**
కామారెడ్డి నియోజకవర్గం లోని ప్రభుత్వ కాలేజీ భూముల్లో జరిగిన అక్రమాలపై సోమవారం కలెక్టరేట్ వద్దకు ఆధారాలతో సహా వస్తానని మీరు ఇచ్చిన పిలుపును ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘం స్వాగతిస్తోందని. ప్రజా సమస్య లపై, ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కాలేజీ భూముల విషయంలో మా సంఘం ఎప్పుడూ రాజీలేని పోరాటం చేస్తూనే ఉందని అన్నారు.ఈ సందర్భంగా మేము మీకు తెలియజేసేది మీరు విసిరిన సవాల్‌ను మేము స్వీకరిస్తున్నాం. చర్చకు రావడానికి మేము పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామన్నారు.ఆధారాలతో వస్తాం కాలేజీ భూముల్లో జరిగిన అక్రమాలను, ఆ భూములు ఎలా అన్యాక్రాంతమయ్యాయో ప్రతి అంశాన్ని ఆధారా లతో సహా నిరూపించడానికి మా వద్ద సాక్ష్యాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.సమయం ఖరారు చేయండి సోమవారం రోజున కలెక్టరేట్ వద్ద ఏ సమయానికి చర్చకు రావాలో మీరే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.మాట తప్పవద్దని రాజకీయ లబ్ధి కోసం కాకుండా, నిజాయితీగా అక్రమాలను వెలికితీసే ఉద్దేశం మీకు ఉంటే, మీరు మాటకు కట్టుబడి చర్చకు రావాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆస్తులను కాపాడటంలో ఎన్.ఎస్.యు.ఐ ఎవరికీ భయపడదు. నిజానిజాలు ప్రజల ముందు, విద్యార్థుల ముందు తేలాల్సిందేనని జిల్లా ఎన్ఎస్ఈఐ నాయకులు ఐరన్ సందీప్ ఆదివారం ఎమ్మెల్యే రమణారెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి కారట పోటీల్లో ప్రతిభ కనాభర్చిన కళదార స్కూల్ విద్యార్థులు

**కథలాపూర్, ఫిబ్రవరి 21(జనంసాక్షి)**
మెట్ పల్లి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న కళాధర్ హై స్కూల్ విద్యార్థులు విజయం సాధించినట్లు చైర్మన్ గడ్డం భూమారెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. బంగారు రజిత పథకాలు కలదార విద్యార్థులు తమ సత్తా చాటారని అన్నారు. విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు కాకుండా కరాట, స్పోర్ట్స్ పట్ల శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. కనధార పాఠశాలలో విద్యార్థులకు ప్రతి సాయంత్రం ఆటలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమలాకర్, ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై జరిగిన దాడి హేయమైన చర్య : నీలం చిన్న రాజులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (జనం సాక్షి)**
కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి కి నిరసనగా, బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చకు రమ్మంటే క్యాంపు కార్యాలయంలోకి దాడి కి వచ్చారని. ఎమ్మెల్యే పై ఆరోపణ చేసిన వ్యక్తి రావాలని పిలుపునిస్తే కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని వచ్చి డ్రామాలు చేశారని విమర్శించారు. మా నాయకుడు ఎమ్మెల్యే రమణా రెడ్డికి ప్రాణ హాని ఉందని. వారికి తగు రక్షణ కల్పించాలని. నిన్న క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన తర్వాత రమణ రెడ్డి కి మద్దతుగా కామారెడ్డి కి బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని, ఎమ్మెల్యే లు రాకేష్ రెడ్డి, పాయల్ శంకర్ ని, ఎమ్మెల్సీ అంజిరెడ్డిని, బీజేపీ సీనియర్ నాయకులు ఎండల లక్ష్మీనాయణని మార్గ మధ్యలో అడ్డుకొని అరెస్ట్ చేసి కామారెడ్డి కి రానీయకుండా ఆదుకోవడం జరిగిందని. ఎన్ని అరెస్ట్ లు చేసిన నీతిగా ఉన్న రమణ రెడ్డి జోలికి వస్తె ఊరుకునేది లేదని ఆయన వెంట బీజేపీ పార్టీ మొత్తం ఉందని అన్నారు.



## కలాం పురస్కారం అందుకున్న వేములవాడ వాసి

### క్రీడారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన చెక్కపల్లి క్రీడాకారుడికి అరుదైన గౌరవం



**వేములవాడ(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి అనిల్ కు ఏపీజే అబ్దుల్ కలాం స్పోర్ట్స్ అవార్డు వరించింది. హైదరాబాద్ హైటెక్స్ వేదికగా 'యాక్ట్ నౌ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 'ఏపీజే అబ్దుల్ కలాం స్పోర్ట్స్ అవార్డ్స్' ప్రదానోత్సవం కన్నుల పండువగా సాగింది. వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖులకు ఈ వేదికపై పురస్కారాలను అందజేశారు. ఈ క్రమంలో, సెపక్టాబాల్ క్రీడలో భారత జట్టు కెప్టెన్‌గా విశేష సేవలు అందిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం, చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి అనిల్‌ను 'ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు' వరించింది. చిన్నతనం నుంచే క్రీడలపై మక్కువ పెంచుకున్న అనిల్, అంతర్జాతీయ వేదికలపై దేశ కీర్తిని దశదిశలా చాటుతున్నారు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి, జట్టును విజయపథంలో నడిపిస్తూ, ఎన్నో పతకాలను భారత్‌కు అందించిన అనిల్ కృషిని నిర్వాహకులు కొనియాడారు. ?కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు అనిల్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని అంతర్జాతీయ విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. 'అబ్దుల్ కలాం పేరుతో ఉన్న ఈ పురస్కారం అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. నా సొంత ఊరైన చెక్కపల్లికి, అలాగే సిరిసిల్ల జిల్లాకు పేరు తీసుకురావడం సంతోషంగా ఉంది. దేశం కోసం మరిన్ని విజయాలు సాధించడమే నా ముందున్న లక్ష్యం' అని పేర్కొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ఫిబ్రవరి 22 (జనం సాక్షి)**ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ ఆలయ చైర్మన్ కొమిరే శంకర్ వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జనం సాక్షి రాయికల్ :**జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన నాగుల గంగయ్య కవిత ల కుమార్తె వందన మల్యాల మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన గుగ్గిల భార్గవ్ రాధ ల కుమారుడు రాకేష్ ల వివాహ కార్యక్రమ ములో పాల్గొని నూతన వధూవరులు ను ఆశీర్వదించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి మైతాపూర్ వార్డు మెంబరు లు బుస గంగా మల్లయ్య అను అనుమల్ల రమ సత్యనారాయణ నాగుల గంగా మల్లయ్య మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి యాటం కిషన్ రావు కాసావెని రమేష్ లు పాల్గొన్నారు.

## వేద పండితుల చే బయోగ్యాస్ ప్లాంట్‌కు భూమి పూజ



**గంభీరావుపేట ఫిబ్రవరి 21(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని పంతులు గారి తోటలో ఆదివారం వేద పండితులచే బయో గ్యాస్ ప్లాంటుకు బయోగ్యాస్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన్ మృత్యుంజయం మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని మొట్టమొదటి బయోగ్యాస్ భూమి పూజ జరిగే కార్యక్రమానికి ఈ ప్రాంత ప్రజల కు బయోగ్యాస్ ప్లాంటేషన్ ప్రతి రైతులకు ఉపయోగపడుతుందని దీనివల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం జరుగుతుందని దీన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల ప్రతినిధి పర్ష హన్మాండ్లు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, ఎర్ర నరసయ్య, వేషాల వెంకటి, నల్ల రాజ్ కుమార్, మండల నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు ప్రజలు పాల్గొన్నారు,

## ఘనంగా శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ధ్వజ స్తంభ మహోత్సవం

### దర్శించుకున్న శృంగేరి పీఠాధిపతులు

### డిఎస్పి నాగేంద్ర చారి



**గంభీరావుపేట ఫిబ్రవరి 22(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ స్తంభ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్ తాటికొండ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఠాధిపతులు శ్రీశ్రీ శ్రీ అల్వాల పుండరీకం ఆచార్య, నల్ల నాగుల భాను ఉదయ ఆచార్య, డి.ఎస్.పి నాగేంద్ర చారి లు మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, ప్రధాన పీఠాధిపతి ఆల్వాపు పుండరీకం ఆచార్య మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గజ స్థంభ మహోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ పుణ్య పల్లం లభిస్తుందన్నారు,ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తుడు దేవుడి ఆశీస్సులతో చల్లగా ఉంటారని శ్రీ వెంకటేశ్వర స్వామి తర్వాత గురువుగా పేరుపొందిన పోతులూరి వీరబ్రహ్మం స్వామి అని తెలిపారుఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర గజ స్తంభ మహోత్సవానికి పాల్గొన్న ప్రతి ఒక్క భక్తులకు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ దేవుని ఆశీస్సులతో ఈ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని ఈ కార్యక్రమానికి దాతలుగా నిలిచిన గజస్తంభ దాత ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ స్వామి డాక్టర్ అభినయ్ హాస్పిటల్ గారికి అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, రైస్ మిల్ల యజమానులకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ తాటికొండ తిరుపతి , విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు, పాలోజీ లక్ష్మి నర్సింలు, ఉపాధ్యక్షులు, తాటికొండ రాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం పాలకవర్గం, వెంకటేశ్వర ఆలయ చైర్మన్ రామాంజనేయులు ఆర్ఎంపి వైద్యులు రాజారాం, సముద్రా లింగాపూర్ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు



**జనం సాక్షి రాయికల్ :**అల్లీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు యం.ఏ. మోఖీద్, దొబ్బల వేణు, అన్నారు. ఆదివారం రోజున అల్లీపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో మంజూరై నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాల పనుల పురోగతిని లబ్ధిదారుల సమక్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....మార్చి చివరి నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జీఓ నంబర్ 96 ప్రకారం గతంలో గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు బెస్మెంట్ లెవల్‌లో ఉంటే మరలా నిర్మించుకునేందుకు ప్రభుత్వం మిగత పనుల నిర్మాణం కోసం రూ.4 లక్షలు విడతల వారీగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బిరుదుల రజిత శేఖర్, అరికిళ్ల సరోజన రవి, అరికిళ్ల లక్ష్మి అంజయ్య, వారి వెంట నాయకులు స్పందన సాగర్ రావు, చిలుముల గంగానర్సయ్య, రాజేందర్, విష్ణు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**జనం సాక్షి రాయికల్ :**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి,కొడిమ్యాల రమ కుటుంబాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్, కడకుంట్ల నరేష్,మున్నూ,పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి, బాపురపు రాజీవ్, కాశవేని రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**జనం సాక్షి రాయికల్ :**రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో,గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం,రథోత్సవం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు?రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలక వర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ గుర్రం మహేందర్ భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి,నాయకులు జక్కుల చంద్రశేఖర్,జక్కుల సాగర్, కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

### ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని

**ముత్తారం ఫిబ్రవరి 22(జనంసాక్షి)** ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం మాజీ జడ్పిటిసి జగన్మోహన్ కరావు అన్నారు.ముత్తారం మండలం శత్రాజ్ పల్లె గ్రామ శివారులోని 181 సర్వే నెంబర్ 8ఎకరాల ప్రభుత్వ భూమిని భూపాల్ పల్లి జిల్లా, టేకుమట్ల మండలం, వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన వ్యక్తి కబ్జా చేసి అందులో పైపులను వేయడం జరుగుతుందని అట్టి విషయమై గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అయన తెలిపారు.చేసినప్పటికీ నామ మాత్రం గానే చూసి చూడనట్లు వదిలి వేశారని అన్నారు. ఇప్పటికైనా కబ్జా కు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి సర్వే చేసి హద్దులు నియమించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటిసి నాగినేని ఇప్పుడు ప్రకటనలోకోరారు.



# ‘ఖని’లో విషాద ఘటన

### ప్రమాదం..ఆ ఇంట విషాదం
### ప్రమాదవశాత్తూ భర్త మృతి
### భరించలేక భార్య ఆత్మహత్య



**గోదావరిఖని, జనంసాక్షి :** వారిద్దరు ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించి దేవాలయంలో పెళ్లిచేసుకున్నారు.అయితే అనుకొని ప్రమాదం ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది.వన్‌టౌన్ పోలీసుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కంబాల భూమయ్య కు ముగ్గురు కూతుళ్లు,ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడైన కంబాలనరేష్ (34)కు తన సింగరేణి వారసత్వ ఉద్యోగం ఇచ్చాడు.అయితే నరేష్ జీడీకే.1వ ఇంక్లయి న్‌లో ట్రామర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు.నరేష్ 14 నెలల క్రితం తనకు దూరపు బంధువైన నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి మమత (30)ను వివాహం చేసుకొని ఉదయ్‌నగర్‌లో ఓ అద్దె యింట్లో మొదటి అంతస్తులో ఉంటున్నారు. ఈ క్రమంలో శివరాత్రి కోసం ఈ నెల భార్యాభర్తలు జాగారం ఉండి 16న కాళేశ్వరం వెళ్లి అలిసిపోయి ఇంటికి తిరిగి వచ్చారు.అలిసిపోయిన నరేష్ ఇంట్లో పడుకోగా, మమత వారి సమీపబంధువు నస్పూర్‌కు అదేరోజు వెళ్లింది.ఇదే సమయంలో 17న నరేష్ నిద్రమత్తులో అలిసిపోయి నడుచుకుంటూ మెట్లపైపడి తలవెనక భాగం..చెవులో నుంచి రక్తం కారటం మొదలైంది.ఇంటి యజమాని సమాచారం మేరకు మమతా తన భర్తను చికిత్స నిమిత్తం అదేరోజు మొదట సింగరేణి ఆసుపత్రికి అక్కడి నుంచి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి కు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు.అక్కడి వైద్యులు నరేష్‌కు తలలో బలమైన గాయమైందని, రక్తం గడ్డ కట్టిందని,సర్జరీ చేయాలని ..ఆపరేషన్ చేసిన నరేష్ కదలడు. .మాట్లాడాడు అని తెలిపారు. మమత మనస్తాపానికి గురై అదే 17న కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ప్రాంతంలో ఒంటిపై పెట్రోల్ పాల్పడింది.నరేష్ చికిత్స పొందుతూ కరీంనగర్‌లోని అదే ఆసుపత్రిలో ఆదివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో మృతి చెందాడు.మృతుని తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసుకొని నరేష్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ అనంతరం బంధువులకు అప్పగించారు.

## యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వివిధ కళారంగాల్లో (మొత్తం 24 విభాగాలు) పని చేస్తున్న కళాకారుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశం గోదావరిఖనిలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కళాకారుల సమస్యలు,అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.జిల్లాలోని అన్ని రంగాల కళాకారులకు ఒక బలమైన ఐక్య వేదికగా ‘కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్’ పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు.భవిష్యత్తులో కళాకారుల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ కళాకారుడు జల్లారం సత్యనా రాయణ ఆత్మకు శాంతి చేకూరాలని కళాకారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సమావేశానికి పక్క జిల్లాల నుండి కళాకారులు శ్రీనివాస్, గంగ భవాని వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. (కావా) కన్వీనర్లు అశోక వేముల, బడికల గణేష్, జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, రేయ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో పెద్దపెల్లి జిల్లా ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము కుమార్ యాదవ్, సీనియర్ కళాకారులు దామెర శంకర్, వి6 శంకర్, జమ్మికుంట నుండి కళాకారులు గంగాభవాని, అచ్చ సత్యవతి, రాజేష్, గొట్టే మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి




**మంథని, ( జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో లో బేగంపేట్ గ్రామానికి చెందిన గుండా సత్తయ్యకు అత్యవసరంగా ా పాజిటివ్ రక్తం అవస రమ ని తెలిసిన వెంటనే మాజీ జడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి స్పం దించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమ యంలో చేసిన ఈ రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని వైద్యు లు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు గంట వెంకటరమణారెడ్డి ని అభినం దిస్తూ, వారి సేవా భావాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడు తూ, రక్తదానం మహాదానం అని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ తరచూ రక్తదానం చేయాలని సూచించారు. ఒక యూనిట్ రక్తం ద్వారా పలువురికి ప్రాణరక్షణ సాధ్యమవు తుందని, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో రక్తం అత్యంత అవసరమని తెలిపారు.ప్రత్యేక సందర్భాలను సేవా దినాలుగా మార్చుకుని రక్తదానంచేయాలని ,సమాజంలోరక్తదానంపైఅవగాహనపెంపొందించాలనిపిలుపునిచ్చారు.

## పోచమ్మ ఆలయం వద్ద బోర్ వెల్ పనులను ప్రారంభించిన సర్పంచ్

**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ముత్యాల పోచమ్మ దేవాలయం వద్ద తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న బోర్‌వెల్ పనులను గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. బోర్‌వెల్ ఏర్పాటుకు అయ్యే మొత్తం ఖర్చును దాత మొగిలి రాయలింగు భరించనున్నట్లు ప్రకటించారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ఆయన సేవా భావాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్, 7వ వార్డు సభ్యుడు పంజా సాయిరాం, నాయకులు మల్యాల మహేష్ గౌడ్, గుర్రం లక్ష్మి మల్లు, చిప్పకుర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక బెడెన్ పావెల్ పార్క్‌లో భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ 169 జన్మదినం..వరల్డ్ థింకింగ్-డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌జీ-1యస్ఓ టు జీఎం కే.చంద్రశేఖర్ హాజరై బెడెన్ పావెల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల నుండి వచ్చిన 200 మంది స్కౌట్..గైడ్స్‌తో శాంతిప్రగతి యాత్ర చేసారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యస్ఓ టు జియం మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో బెడెన్ పావెల్ ఒక నూతన ఒరవడిని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా నిస్వార్థ సేవలో ఎందరికో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు.దేశ సేవలో విద్యార్థి దశ నుండి ఒక సైనిక వ్యవస్తవలే విద్యార్థులను భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తూ దేశం గర్వించదగ్గ ఆదర్శాలను కొనసాగిస్తూన్నారని గుర్తు చేశారు.ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.స్కౌటింగ్ గురించి వివిధ మెలుకువలు, ప్రాణప్రాయ పరిస్థితిలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు.స్కాట్ అండ్ గైడ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఫస్ట్ ఎయిడ్ చికిత్స గురించి..ఉదయం నుండి సాయంత్రం వరకు స్కౌట్స్..గైడ్స్‌కు వివిధ ఆటల పోటీలు..శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమములో అధికారుల సంఘం అధ్యక్షులు కోలా మల్లేశం,ఏఐటియుసి బ్రాంచి సెక్రటరి రంగు శ్రీను, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఓ హనుమంతరావు,స్కౌట్స్, గైడ్స్ గట్టుమల్లు, కె.బుచ్చయ్య,ఎ.దేవేందర్. డి.కుమార్, జే.రవీందర్, సాంబయ్య, ఎం.డి.భషీర్, నిజాముద్దీన్, శశికళ, పాఠశాలల స్కౌట్..గౌడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో నగర మేయర్



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి-ఠాకూర్..రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదివారం ఎన్టీపీసీ లక్ష్మినరసింహ గార్డెన్‌లో జరిగిన గాదె స్వప్న-అశోక్ కుమార్తె సౌమ్యశ్రీ-హరికృష్ణ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మనాలి-ఠాకూర్ నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.దాంపత్య జీవితం ఆనందమయంగా..ఆయురారోగ్యాలతో సుభిక్షంగా సాగాలని కోరారు.కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడారు.

## పశువుల డాక్టర్ నిర్లక్ష్యానికి బర్రె మృతి

### వైద్యునిపై చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్



**గోదావరిఖని, జనంసాక్షి :** లింగాపూర్ గ్రామానికి చెందిన రైతు తిప్పని రాములుకు చెందిన బర్రె గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిందని..పశువైద్యుని నిర్లక్ష్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బర్రె గతవారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా సంబంధిత పశువైద్యునికి సమాచారం అందించినప్పటికీ, సకాలంలో స్పందించకపోవడంతో బర్రె మృతి చెందిందని తెలిపారు.రైతు రాములు మాట్లాడుతూ వైద్యులు పల్లె ప్రసాద్‌కు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకుండా, ఫోన్ ఎత్తకుండా నిర్లక్ష్యం చేయడంతోనే పశువు ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు.ఈ ఘటన కారణంగా సుమారు లక్ష రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వైద్యులు పల్లె ప్రసాద్‌పై తగిన చర్యలు తీసుకోవాలని,అలాగే తనకు న్యాయం చేయాలని రైతు డిమాండ్ చేశారు.పశుసంవర్ధక శాఖ అధికారులు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రైతుకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ నూగిళ్ల మల్లయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన కందునూరి కుమార్



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన నూగిళ్ళ మల్లయ్యను ఆదివారం బిజెపి నాయకులు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి,కందునూరి కుమార్ తదితరులు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.

## అంగరంగ వైభవంగా నారాయణపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న పలువురు నేతలు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఆదివారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గౌడ సంఘం నాయకులు మూల హరీష్ గౌడ్, చంద్రమౌళి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా ప్రతిష్టించారు.ఈ సందర్భంగా, కొదురుపాక మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు, ఎర్రవె ల్లి వేణుగోపాలరావు,మూల హరీష్ గౌడ్ ,చంద్రమౌళి ,అవిరినేని ప్రవీణ్ రావు ,తదితరులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, మూల హరీష్ గౌడ్, చంద్రమౌళి ,తదితరులు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రేణుక ఎల్లమ్మ తల్లి ని వేడుకున్నారు.

# మేయర్ చొరవతో..

### విద్యుత్ సరఫరాకు కనెక్షన్ ఇచ్చిన ఎన్‌పీడీసీఎస్ అధికారులు



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి చొరవతో గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న నాలుగు రోడ్ల కూడలి ఎదుట అంధకారం తొలగింది.నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూడలిలో హై మాస్ట్ లైట్ ఏర్పాటు చేసినప్పటికీ విద్యుత్ సరఫరా కనెక్షన్ ఇవ్వడంలో ఎన్‌పిడిసిఎల్ లైన్ సమీపంలో లేక జాప్యం జరిగింది.ప్రధాన రహదారి కావడంతో చీకట్లో వాహనదారులు ,అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే పేషంట్లు ఇబ్బందిపడుతున్న విషయం దృష్టికి రావడంతో మేయర్ మహంకాళి స్వామి చొరవ తీసుకొని ఎన్‌పిడిసిఎల్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా కనెక్షన్ వెంటనే ఇవ్వవలసిందిగా ఆదేశించారు.ఎన్‌పిడిసిఎల్ అధికారులు స్పదించి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా అయ్యే లైన్ నుండి కనెక్షన్ ఇవ్వడంతో ఆదివారం నుండి అక్కడ హై మాస్ లైట్ వెలుగుతోంది.

# రజక కులస్తులపై కిరాతక క్రూర దాడి

### నిందితులపై కఠిన చర్య తీసుకోవాలి

### చాతల శివ



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో చాకలి కుటుంబం పై అమానుషంగా, అతి కిరతకంగా దాడి చేసి రెండు నెలల పసికందును బలి తీసుకున్న ఘూతుకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, నిందితులు ఎంతటి వారైనా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు చాతల శివ డిమాండ్ చేశారు.అగ్రకుల అహంకారం తో, అధికారం మదంతో ఈ ఘటనకు పాల్పడిన నిందితులపై హత్య కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని పోలీస్ అధికారులను కోరారు.కుమ్మెర మల్లన్న జాతరలో చాకలి కుటుంబం పై అతి కిరాతకంగా దాడి చేసి రెండు నెలల పసికందును కాలుతో తన్ని ప్రాణాన్ని బలి తీసుకున్న స్థానిక రెడ్డి సర్పంచ్ తుకారంరెడ్డి, ఉంధ్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, కన్నిరెడ్డి, ఉపేందర్ రెడ్డి,మరికొందరు చాకలి చంద్రకళ కుటుంబం మల్లన్న దర్శనం చేసుకోవడానికి వెళ్లగా దర్శనం చేసుకోకుండా పై వ్యక్తులు వారిని అడ్డుకోగా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించగా బూతులు తిడుతూ దుర్భాషలాడుతూ అతికిరాతకంగా క్రూరంగా కొట్టి పసి కందును కాలుతో తన్ని హత్య చేసిన దుర్మార్గులపై బాధితులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లగా పోలీసులు బాధితులనే బెదిరించి, పైగా బాధితుల మీదనే కేసులు బనాయించి, బాధితుల ఫిర్యాదును తిరస్కరించిన పోలిసుల వైనం పై చాతల శివ ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకూ రజక సంఘం అండగ ఉంటుందని బాధితులకు భరోసా ఇచ్చారు .దురాహంకార సంఘటనను చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నాము.నిందితులపై మర్డర్ కేస్ నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.నాగర్ కర్నూలు జిల్లా ఎస్ పీ,కలెక్టర్ వెంటనే బాధితులకు భద్రత కల్పించాలి తగు నష్టపరిహారం చెల్లించాలి, వారికీ సరైన వైద్యం చేయించాలని డిమాండ్ చేస్తున్నాము.ముఖ్యమంత్రి ఉమ్మడి జిల్లాలో జరిగినందుకు వెంటనే జోక్యం చేసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చాతల శివ డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను దృతం చేస్తామని చాతల శివ హెచ్చరించారు.

# ఓడినా!! ప్రజల వెన్నంటే ఉంటాం

### గెలుపు ఓటములు దైవాధీనం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** గెలుపు ఓటములు దైవాధీనము లని, ఓడినా, ప్రజల వెన్నంటే ఉండి ప్రజాసేవ చేస్తామని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి పాలు అయినా పలువురు అభ్యర్థులు తమ మనోగాతాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో పోటీ చేయడం అందరికీ కల్పించిన రాజ్యాంగ హక్కు అని, ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం ఓటమి చెందడం అనేది ఓటర్ల చేతిలో ఉంటుందని స్పష్టం చేశారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డ్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయిన కూకట్ల నాగరాజు, పదవ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయినా అనుమాల బాపూరావు, నాలుగవ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలు అయినా, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మూడవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి పాలు అయిన రఫిక్, 9వ వార్డు నుండి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలు అయినా సూర శ్యామ్, అదే 9వ వార్డు నుండి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలు అయిన గొట్టం మహేష్ తదితరులు ఎన్నికలు ఏవైనా ప్రజల తీర్పు శిరసావహిస్తామని, తమకు ఓట్లు వేసి ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమి పొందిన నైతికంగా మేమే గెలిచామని తమ ధీమా వ్యక్తం చేస్తూ, ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తామని స్పష్టం చేశారు. ఏది ఏమైనా గెలుపు ఓటములు అనేవి సహజమని, పదిమంది పోటీచేసిన ఒక్కరే గెలుస్తారన్నది జగమెరిగిన సత్యం!!! దీంట్లో బాధపడాల్సినది ఏమీ లేదు!!!

# మానవత్వం చాటిన 'నీడ'

**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక అశోక్‌నగర్ స్వతంత్ర చౌక్‌కు చెందిన నలవాల అమృతమ్మ గత కొంతకాలంగా గాల్‌బ్లాడర్ స్టోన్..ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.వైద్యులు ఆపరేషన్ చేయడం సాధ్యం కాదని చెప్పడంతో నిత్యం కడుపునొప్పిని తట్టుకుంటూ మందులతోనే జీవితం కొనసాగిస్తున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమెకు పిల్లలు ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో చూసుకునే వారు లేక అసహాయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు.దయనీయ పరిస్థితిని తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సేవా సంస్థ వెంటనే స్పందించింది. సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్ 'నీడ మన 100 రూపాయలు-సమాజం కోసం' గ్రూప్ సభ్యుల సహకారంతో రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఆ వృద్ధురాలికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు నీడ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సమాజంలో సహాయం అవసరమైన ప్రతి ఒక్కరికీ తమ వంతు సేవలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌గౌడ్, సోనీ బిల్డర్స్ కూర్మ శ్రీనివాస్, దిగువ శ్రీనివాస్, రాధికా, పున్నం తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీల పంపిణీ

**ఫిబ్రవరి 22(జనంసాక్షి) :**రేగుంటలో క్రికెట్ క్రీడాకారులకు పంచిరి నవీన్ సొంత ఖర్చులతో తయారు చేపించిన జెర్సీలను సర్పంచ్ తీట్ల లహరి-రాజేష్ ఉప సర్పంచ్ గనవేని నందిని మల్లేష్ లు వార్డ్ మెంబర్లు ఆల్ యూత్ అసోసియేషన్ డ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు గ్రామ నాయకులు టీం 15 సభ్యులు గ్రామ ప్రజలతో కలిసి జెర్సీలను అందించారు..క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జెర్సీలను అందించిన పంచిరి నవీన్ ను రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ డ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో తీట్ల రాజేష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గనవేని మల్లేష్ యాదవ్ గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో..వార్డ్ మెంబర్లు నాయకులు క్రీడాకారులు గ్రామ ప్రజలు.బాస రాజారెడ్డి, ఎండీ భసీర్, కలుసాని రాజన్న, కత్తి నరేష్, రంగు రామ గౌడ్ సురకంటి తిరుపతి రెడ్డి,కాటిపల్లి నారాయణ పాల్గొన్నారు

# దుండగులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

**○బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని రజకుల కొవ్వొత్తుల ర్యాలీ!!**

**○రజక సంఘం నేతలు!! ○ చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన!!**



సుల్తానాబాద్,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో చాకలి కుటుంబం పై అమానుషంగా దాడి చేసి రెండు నెలల పసికందును బలి తీసుకున్న దుండగులపై వెంటనే ప్రభుత్వం పోలీస్ ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రజక సంఘం నేతలు ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం నేతలు నిట్టూరి శ్రీనివాస్ నిట్టూరి మైసయ్య చాతల శివ నిట్టూరి అంజయ్య తదితరులు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించు కునే విధంగా రజకులపై రెడ్డి అగ్రకుల దుండగులు అధికార పార్టీ అండదండలతో అధికార మదంతో కుమ్మెర మల్లన్న జాతరలో చాకలి కుటుంబంపై అతి కిరాతకంగా దాడి చేసి పసి గుడ్డును కాళ్లతో తన్ని హత్య చేయడాన్ని సహించ రానిదని, అన్నారు. ప్రజాస్వామ్యానికే ఇలాంటి సంఘటనలు సిగ్గుచేటని సభ్య సమాజం తలదించుకునే విధంగా రెడ్డి దురాహంకార దుండగులు అమానుషంగా దాడి చేయడం పట్ల అట్టడుగు వర్గాలు ఎంతో ప్రాణ నష్టం తో చిన్న చూపు చూస్తూ రజకులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. దుండగులు ఏ పార్టీ వారైనా వెంటనే కఠిన చర్యలు తీసుకొని వారిపై హత్య కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను అట్టడుగు వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా రేణుక తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



**ఎడపల్లి, ఫిబ్రవరి 22 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న రేణుక తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ఆదివారం ఘనంగా ముగిసాయి. కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గౌడ సంఘం ప్రతినిధులు వారి కుటుంబాలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయంకు హాజరై అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ప్రతిష్టాపన వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమా లలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ మేరకు కుర్నాపల్లి మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, గౌడ సంఘ ప్రతినిధులు పరశురాం గౌడ్, అశోక్ గౌడ్ తో పాటు ఇతరులు అమ్మవారి కార్యక్రమా లను నిర్వహించారు. జైతాపూర్ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగుల రాజు గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఎలాంటి అవాఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ ఎంసీఏ కోర్సులు ప్రారంభించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (జనం సాక్షి)**
విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కోతిమిర్కార్ వినయ్ కుమార్ ఆదివారం డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోతిమిర్కర్ వినయ్ కుమార్ మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా అధికారపక్ష ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ మరియు స్థానిక బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అవినీతి ఆరోపణలపై పరస్పరం ప్రెస్ మీట్లు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. నిజంగా అభివృద్ధి పట్ల శ్రద్ధ ఉంటే, తమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా కోర్సులు అందుబాటులో లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా విద్యార్థులు ఎన్నో సంవత్సరాలుగా ఎంబీఏ, ఎంసీఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గతంలో షబ్బీర్ అలీ కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటికీ ఆ దిశగా చర్యలు కనిపించడం లేదన్నారు. ఎంబీఏ, ఎంసీఏ చదవాలంటే విద్యార్థులు నిజామాబాద్ లేదా హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందని, అక్కడ అధిక ఫీజులు, వసతి ఖర్చులు భరించలేక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరం నుంచే కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రారంభించాలని, అలాగే జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల మరియు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపనకు మాజీ మంత్రివర్గం ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ మరియు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి చొరవ చూపి కామారెడ్డి ని ఎడ్యుకేషన్ హబ్బుగా తీర్చిదిద్దాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సేన నాయకులు రాహుల్, సురేష్, అంజి, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 22(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డులో డాక్టర్ కె వి రావు . గ్యాపాకర్థం కామన్ నిర్మాణం శంకుస్థాపన చేసిన తదుపరి 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప - రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ముందుగా 22 వ వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ మరియు కౌన్సిలర్లు శ్రీకాంత్,కొమ్ము సుధాకర్,అమ్రేశ్, కమల్, గుజ్జుల కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హంసిణి డీజీ హైస్కూల్లో వీడ్కోలు సమావేశం




**వేములవాడ(జనంసాక్షి):**
వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి హైస్కూల్లో ఆదివారం వీడ్కోలు పార్టీ ఉత్సాహంగా
నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, మిమిక్రీ ప్రదర్శనలు, వివిధ గేమ్స్ నిర్వహిస్తూ సందడిగా గడిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వివిధ కార్యక్రమాలు పాఠశాల మినీ థియేటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు గోవుల యజమానులతో సమావేశం..

## తప్పనిసరిగా హాజరు కావాలి

**లేనిపక్షంలో గోవులను గోశాలకు తరలిస్తాం**

**మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి**



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ గోవుల యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నేడు సోమవారం ఉ. 11.00 గంటలకు మంథని మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేయనైనది కావున గోవుల యజమానులు ఈ సమావేశానికి తప్పనిసరిగా రావాలని.. లేని పక్షంలో గోవులను గోశాలకు తరలిస్తామని .మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంథని పట్టణ ప్రజలు నీటిని వృధా చేయకుండా నల్లాల నుండి నీటిని పట్టుకున్న తరువాత టాప్స్ ఆఫ్ చేసుకోని పొదుపుగా వాడుకోవాలని కోరారు.